## 19 . ధర్మవరం కృష్ణమాచార్యులు- చిత్రనళీయం

ధర్మవరం కృష్ణమాచార్యులు ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం జిల్లా తాడిపత్రి తాలూకా ధర్మవరంలో శ్రీమతి లక్ష్మీదేవమ్మ, కృష్ణమాచార్యులు దంపతులకు 1953 లో జన్మించారు. తెలుగు పండితులైన తండ్రి వద్దనే సంస్కృత, ఆంధ్ర, కన్నడ భాషలను అభ్యసించారు. నాలుగో సంవత్సరంలోనే అమరకోశము, ఆరవ సంవత్సరంలోనే ప్రతాపరుద్రీయం మొదలైన అలంకార శాస్త్ర గ్రంథాలను అభ్యసించారు.

చిన్నతనం నుండే వీరికి నాటకాలు, నటన అంటే ఎంతో ఇష్టం .తెలుగులో తొలి స్వతంత్ర నాటక రచన చిత్రనళీయం నాటకం.ఇది 1886లో ప్రచురితమైంది. మీరు మొత్తం ఎనిమిది నాటకాలు రచించారు. రెండు కన్నడ నాటకాలను, ఒక ఆంగ్ల నాటకాన్ని కూడా రాశారు.

నాటక రచనలోనూ, నటనలోనూ సిద్ధహస్తులైన కృష్ణమాచార్యులు “నవరస వినోదిని సభ” అనే పేరుతో నాటక సమాజాన్ని స్థాపించి, నటులకు శిక్షణ ఇచ్చేవారు .ధర్మవరం

వారి నాటకాలు అన్నింటిలో చిత్రనళీయం, విషాద సారంగధర ఉత్తమమైనవి. సారంగధర విషాదాంత నాటకాలలో తొలిరచన.

ధర్మవరం కృష్ణమాచార్యులు నటనా చాతుర్యానికి ముగ్ధులైన గద్వాల సంస్థానాధీశులు వీరికి 1910లో 'ఆంధ్ర నాటక పితామహ' బిరుదును ప్రదానం చేశారు. 19, 20 శతాబ్దాలలో నాటక సారస్వతానికి పునాదులు వేసిన వారిలో కృష్ణమాచార్యులు ఒకరు.

**చిత్రనళీయం:**

చిత్రంలోని నాటకాన్ని 1886 లో బళ్లారిలో మొట్టమొదటగా ప్రదర్శించారు .మహాభారతంలో అరణ్య పర్వం లో ఉన్న నలోపాఖ్యానం కథ చిత్రనళీయం యొక్క ఇతివృత్తం. విదర్భ దేశాధిపతి అయిన భీమరాజు తన పురోహితుడు సుదేవుని దేశాలన్నీ తిరిగి రమ్మని నలుని దగ్గరకి పంపిస్తాడు. సుదేవుడు దమయంతి చిత్రపటాన్ని నలునికిచ్చి, అతని హృదయంలో ప్రేమ అంకురించి విధంగా చేస్తాడు. దమయంతిని దేవతలు కూడా ప్రేమించడం ,స్వయంవరంలో పాల్గొనడానికి వస్తున్న నలుణ్ణే దేవ

దూతగా పంపడం చేస్తారు.సరస్వతీ దేవి వర ప్రభావంతో దమయంతి నలుని గుర్తిస్తుంది. అందుకు శనీశ్వరుడు కోపించి నలదమయంతులను అష్ట కష్టాల పాలుచేసి, విడగొట్టడం మొదలైన అంశాలతో కథ నడుస్తుంది.

దమయంతికి రెండోసారి స్వయంవరం చాటించడం అతి వేగంగా గుర్రాన్ని నడపగల శక్తి ఉన్న నలుడు రథసారథి గా ఉండి విదర్భ రావడం, అక్కడ నలుణ్ణి, దమయంతి గుర్తించడంతో కథ సుఖాంతమౌతుంది .దీనిని కొన్ని మార్పులు చేర్పులు చేసి 5 అంకాల నాటకంగా ధర్మవరం వారు రచించారు.

ఇవే కాకుండా సావిత్రి చిత్రాశ్వం, సారంగధర, పాదుకా పట్టాభిషేకం, రోషనారా శివాజీ, ప్రమీలార్జునీయం మొదలైన అనేక నాటకాలను ధర్మవరం కృష్ణమాచార్యులు రచించారు.